# మనసు పొరల్లో



## విశ్వనాథ రమ

"సుగుణ గారూ!"

ఆ పిలుపు వినిపించడం మూడోసారి. అయినా ఆమె స్పందించలేదు. మళ్ళా ఆ పిలుపు వినిపించడం ఇష్టంలేనట్లు విసుగ్గా లేచి కర్టెన్ తొలగించింది.

ఎదురుగా అమృతం

ఎప్పటిలా చిరునవ్వు.

లోలోపల నుండి తరుముకొస్తున్న కోపాన్ని బలవంతంగా అదిమి పెట్టుకొని చికాగ్గా అంది

"ఏమిటి?"

"లైబ్రరీ నుండి పుస్తకాలు తెచ్చాను. తీసుకోండి!"

టీపాయ్ మీద పెట్టాడతను.

అతని వంక ఏహ్యంగా చూస్తూ అంది.

"నాకక్కర్లేదు!"

అయినా అతని మొహం ప్రశాంతంగా సెలయేరులా ఉంది.

"పుస్తకాలు మంచి మిత్రుల్లా మనసుకి ఉల్లాసం కలిగిస్తాయ్. చదవండి!"

కార్చిచ్చులా కాలుతున్న ఉద్వేగాన్ని కోపాన్ని నిగ్రహించుకోలేనట్లు గిర్రున వెనక్కి తిరిగి ఇంట్లోకి వెళ్ళిపోయింది.

ఒకవేక్క మింటిని తాకుతూ అలల్లా ఎగిసిపడుతున్న ఆలోచనల హోరు గుండె సముద్రంలో అలజడి రేకెత్తిస్తోంది. భారంగా ఈజీఛెయిర్‌లో వాలింది.

ఎపిటో ముందు నుండి అతని ప్రవర్తన అనుమానాస్పదంగానే ఉంది. ఎప్పుడూ ఏదో నెపంతో తమ వాటాలోకి వచ్చి పిచ్చిపిచ్చిగా వాగుతుంటాడు.

అసలిలాంటి మనిషికి ఇల్లెందుకిచ్చావని తల్లితో ఎప్పటికప్పుడు పోట్లాడుతూనే ఉంటుంది అంతా సడన్‌గా జరిగిపోయింది. బంధువులింటికి పెళ్ళికి వెళ్ళగానే ఖాళీగా ఉన్న ముందు వాటాలో ఈ మహానుభావుడు దిగిపోయేడు.

అతని భార్య ప్రవర్తన మరీ ఘోరం ఎప్పుడూ ముంకులా ఉంటుంది. పగలు చూస్తే రాత్రికల్లోకొచ్చే ఆమెని చూస్తే చెప్పలేనంత ఎలర్జీ తనకి

అమృతం మనసు వెన్న. ఎలాంటి సహాయం కావాలన్నా వెంటనే చేస్తాడు. ఆ పిల్ల కూడా బాగా

నెమ్మదస్తురాలే సుగుణా! అంటూ త… వాళ్లను వెనకేసుకొస్తుంటే మరీ ఒళ్లు మం…తూం టుంది.

ఫస్ట్ తారీకు వచ్చేసరికి అద్దె ఇ…స్తాడని అమ్మకి అతను మంచివాడిగానే క…స్తాడు.

ఔనుమరి! నెలనెలా జీతం తెస్తాం… కురూ పిలాంటి దాన్ని చేసుకున్నాడు. డబ్బు… కరువు లేదుగా.

అసలు ఎవరితో సంబంధం లేక… తా వాళ్ల మానాన వాళ్లుంటే తనకి చికాగ్గా … పించక పోను.

అదేపనిగా పగలు రాత్రి తే… కుండా తమింటికి అతనొచ్చి ఏవో కబుర్లా… ం తన యోగక్షేమాలు తెలుసుకోవడం … స్తూంటే మ్మాత్రం ఒంటికికారం రాసుకున్న… తోంది.

తనెలా ఉంటే ఇతనికేం! తన … గోగులు గురించి ఇతని కెందుకింత తాపత్ర… ం అని పిస్తుంది.

ప్రతి మనిషి కొన్ని పరిమితుల… ఏర్పాటు చేసుకోవాలి. ఎదుటి వాళ్ల పర్సనల్ వి… యాలలో జోక్యం చేసుకోకుండా ఉండటం తన … ధి తెలు సుకో వటం.

అసలెలాగైనా వీళ్లని ఖాళీ చేయి… లి. లేక పోతే తనకి ప్రశాంతత ఉండదు.

ఈసారు ఎవరికీ అద్దెకివ్వకూ… ు. వాళ్లి చ్చే డబ్బు తమకి ముఖ్యం కాదు. … కి కాస్త కాలక్షేపం అవుతుందని మొదట్లో అద్దె … వ్వడానికి ఒప్పుకుంది.

అదిలా న్యూసెన్స్‌గా మారుతుం… ఊహిం చలేకపోయింది.

క్రమంగా ఆమె మస్తిష్కంలో మె… పులాంటి ఆలోచన ప్రవేశించింది.

*　　*

ముందు వాటాలో సామాన్ల శ… వినిపి స్తూంటే మనసు తేలిగ్గా అనిపించ సా… ది సుగు ణకి.

ఉదయాన్నే తల్లి మాటలు బ… గా విని పించాయ్.

"ఇల్లు ఖాళీ చెయ్యమనగానే … మృతం ఎంతో బాధపడ్డాడు. ఈ వీధిలోనే ఇల్లు ద… కిందిట. అందుకే ఈ రోజు మంచిదని ఖాళీ చే… న్నాడు!"

పీడ విరగడౌతుంది. గట్టిగా మనసులో … సుకొంది సుగుణ.

సామాన్ల శబ్దం క్రమంగా సద్దు… గింది.

హు! ఇక ఇల్లు కామ్‌గా ఉంటుం… కసారి అనుభవం అయింది కాబట్టి ఇంకె… ఇల్లి వ్వకూడదు.

తలుపు శబ్దం వినిపించడంతో … అటు వైపు దృష్టి మరల్చింది.

తాళం చెవులు అందిస్తూ అమ్మ… తల్లితో అతనేదో చెప్పబోతూంటే ఆసక్తిగ … గింది.

"పుట్టిన దగ్గరనుండి అనా… మంలో ఉండిన వాణ్ణి. ఎవరి ఆప్యాయత … తగానో అలమటించిపోయాను. అమ్మలా… దరించే మిమ్మల్ని చెల్లిలా కనిపించే సుగు… విడిచి వెళ్లాలంటే బాధగానే ఉంది. అం… ఎక్కువ మమకారం పెంచుకోకూడదేమో!

కాలేజీ చదివేటప్పుడు నా ఫ్రెం… చెల్లెలు అచ్చం సుగుణలాగే ఉండేది. కాని … ళ్లయిన ఆరు నెలలకే ఆమె పోయింది. అం… సుగుణని చూస్తుంటే తెలీని ఆత్మీయత … ంది.

కాని... సుగుణకి మాత్రం నా… లన్నా నేనన్నా అయిష్టం ఏర్పడింది. అం… నాపట్ల ఎప్పటికప్పుడు దురుసుగా ప్రవర్తి… ంది.

పోన్లెండి చిన్న పిల్ల. మా ఆవిడ … నెమ్మ దస్తురాలు. అందవిహీనుల పట్ల ఈ సమాజం ఎలా ప్రవర్తిస్తుందో తెలుసుకున్నాను. అందుకే ఎప్పటికప్పుడు బాధపడే కమలను ఓదార్చి పెళ్లి చేసుకున్నాను. నా కాలేజీ చదువుకయ్యే ఖర్చు కమల వాళ్లన్నయ్య భరించేడు. అందుకే ఇద్దరం కలిసి ఉద్యోగం చేసి ఆబాకీ తీర్చాలని నిశ్చయించుకున్నాం.

నా సోదంతా చెప్పి విసిగిస్తున్నాను కదూ! మా ఇంటికి వస్తూండండి. తెగిన గాలిపటంలాంటి వాణ్ణి. ఎలాంటి ఆధారం దొరికినా కొండంత అండ ఉన్నట్లు సంబరపడిపోతాను!"

ఇంక ఏ మాటలు వినిపించలేదు సుగుణకు. కడుపులోంచి ఉప్పెనలా పొంగుతున్న దుఃఖాన్ని అరికట్టలేక రెండు చేతుల్లో మొహాన్ని దాచుకుని వెక్కివెక్కి ఏడ్వసాగింది.

వెన్నలాంటి స్వచ్ఛమైన మనసున్న అమృతం గురించి ఎంత చెడ్డగా భావించుకొంది. మనసు పొరల్లో దాగున్న అనుమానాలు కరిగి పోతూంటే హిమాలయం లాంటి వ్యక్తిత్వం కలిగిన అమృతం మనసుకు లోలోపలే జోహార్లర్పించింది.

## నేపాల్ లో దీపావళి

భారత దేశంలోనే కాకుండా విదేశాల్లో కూడా అమితోత్సాహంతో జరుపుకునే పండుగ దీపావళి. నేపాల్‌లో ఈ పండుగను 'తీహార్' అనే పేరుతో 5 రోజులు జరుపుకుంటారు. భారతీయుల వలెనే వారుకూడా లక్ష్మీపూజ చేస్తారు. పండుగరోజు వారు తమకు ప్రీతి పాత్రమైన జంతువులను కూడా ఈ పండుగలో పాలుపంచుకునేట్లు చేస్తారు. కుక్కలకు ఇష్టమైన ఆహారం, గోపూజ చేయడం వారి ఆచారం. పండుగ నాడు రాత్రంతా ప్రజలు జూదం ఆడతారు.